# నీ తోడు కావాలి

"అయిదువేలుకి మాట్లాడుకుని మూడు వేలు యిస్తానంటే ఎలా సార్? నేనూ కేవలం ఈ వృత్తిమీద ఆధారపడి బ్రతుకుతున్నదాన్నే. అయిదువేలూ యివ్వండి'' లెక్కపెట్టిన డబ్బును తిరిగి నిర్వాహకుడిచేతికి అందిస్తూ అంది ఆమె.

''అదికాదు మేడమ్. కలెక్షన్ పూర్తిగా రాలేదు. యిస్తానన్న దాతలు ఇంకా యివ్వలేదు. ఈసారికి దీనితో సరి పెట్టుకోండి'' అన్నాడు అతడు.

''సారీ సార్! మాకు పనిదొరికేదీ ఈ సీజన్‌లోనే. ఈ కార్యక్రమాలలో సంపాదించుకున్న సొమ్ముతోనే ఏటికేడాదీ సంసారం నడుపుకోవాలి. మీరు అన్యథా భావించవద్దు. ఎలాగైనా అయిదువేలు ఇప్పించండి. మీకు రావాల్సినవి ఎలాగూ ఉన్నాయి కాబట్టి మరోసారి మీరు నన్ను ఉపయోగించుకోవాలంటే ఇవ్వక తప్పదు. నా పరిస్థితి అర్థం చేసుకోండి. ప్లీజ్!'' అందామె.

''అదికాదు మేడమ్... మీకు ఇందాక స్టేజిమీద రెండువేల రూపాయలుబహుమతిగా వచ్చింది కదా! దానితో మీ అయిదువేలుమీకు ముట్టినట్టే కదా!''

ఆమె సూటిగా చూస్తూ అనుమానంగా అంది.

''ఇది మీకు వచ్చిన ఆలోచనేనా? ఎవరైనా ఇచ్చిందా?''

''ఆఁ! నేనే ఇచ్చాను. ఏంటి? ఇందాకట్నుంచి చూస్తున్నాను! నువ్వెంత అడిగితే అంతా ఇచ్చేయాలా! ఆర్టిస్టు అన్నాక ఆమాత్రం అడ్జస్ట్ అవలేవా? అతను డబ్బు వసూలు అవలేదని చెబుతున్నాడుగా!'' అని ఆమెను గదమాయించి...

''ఏరా రాఘవ! ఆమె అలా దబాయిస్తోంటే నీళ్ళు నములుతావేం? ఇవ్వం అని ఖచ్చితంగా చెప్పక!'' అని నిర్వాహకుడు రాఘవనుద్దే శించి తల ఎగరేసి మాట్లాడుతున్న ఆ వ్యక్తిని చూస్తూనే ఆమె కోపోద్రిక్తురాలైంది.

అతను తనతో నటించిన హీరో పాత్రధారి 'రమేష్'.

''హు ఆర్ యు టు టెల్ లైక్ దట్? అలాంటి సలహా ఇవ్వడానికి సిగ్గులేదూ? సాటి మనిషివై ఉండి, అందునా ఆర్టిస్టు సాధక బాధకాలు తెలిసి కూడా అలాంటి సలహా ఇస్తావా! బహుమతిగా వచ్చిన సొమ్మును 'బాడుగ' సొమ్ముతో కలుపుతారా ఎవరైనా? ఏదీ! ఎవరినైనా రమ్మను. వచ్చి న్యాయం చెప్పమను'' అందామె తోక తొక్కిన త్రాచులా!

''ఓకే మేడమ్. సారీ ఫర్ ద ట్రబుల్ గివెన్ టు యు. నేను వాళ్ళ దగ్గర నుంచి తరువాత కలెక్టు చేసుకుంటాను. ముందు మాట్లాడుకున్నట్టుగా అయిదువేలు ఇస్తాను తీసుకువెళ్ళండి'' అన్నాడు రాఘవ లాల్చీ జేబులోంచి డబ్బు తీస్తూ.

''ఏంటి? నువ్వేమైనా గొప్ప నటివి అనుకుంటున్నావా! నీ చరిత్ర ఎవరికీ తెలీదనుకుంటున్నావా? ఏదో కాస్త పేరున్న దానివి కదా, పాత్రహిస్తే ఇంకా ఎలివేట్ అవుతావు కదా అని నీపేరు నేనే సిఫార్సు చేశాను తెలుసా! సిగ్గు లేదూ అని నువ్వు నన్ను అడుగుతున్నావా! నేను తలుచుకుంటే అంగుళం ఇక్కడ నుంచి కదలగలవా! ఒరేయ్! నువ్వు డబ్బు ఇవ్వకురా! ఏం చేస్తుందో చూద్దాం!'' అన్నాడు రమేష్.

అవతల వాళ్ళ బలహీనతమీద దెబ్బకొడితే మన గెలుపు ఖాయం అనేది బలహీన మనస్కుల లక్షణం. ఆ కోవకు చెందినవాడు రమేష్.

ఆమె ఒక అడుగు ముందుకు వేసి పకపకా నవ్వింది. రాఘవ ఇచ్చిన డబ్బు తీసుకుని లెక్కపెట్టుకుని సంతృప్తికరంగా దానిని భద్రపరుస్తూ అంది.

''ఏంటి? చరిత్రలు దాకా వెళ్తున్నావ్? చరిత్రలు ఉన్న వాళ్ళే రంగం మీదకు వస్తారు. లేనివాళ్ళు ఎపుడూ తెరవెనుకే ఉంటారు. మనం కళాకారులం రమేష్. ఒకరొనొకరం అవమానించుకోవడం పద్ధతి కాదు. నువ్వు తలుచుకుంటే అంగుళం ఇక్కడ నుంచి కదలలేనా? నేనేమయినా నీ కట్టుకున్న భార్యనా?

కొత్తపల్లి ఉదయబాబు

చంపేస్తావా ఏంటి నన్ను? ఆడది కోరివస్తే అనుభవించాలి గాని, బలవంతంగా అనుభవిస్తే దాన్ని ఏమంటారో తెలీదా నీకు? నీ ఆంతర్యం ఆమాత్రం అర్థం చేసుకోలేనా నేను?

మనం ఎన్నో ఏళ్ళ నుంచి కలిసి నటిస్తున్నాం. లేడీ ఆర్టిస్ట్ అంటే కేవలం అందుకే వస్తారనా ఏమిటి మీ ఉద్దేశం? రియల్లీ ఐ పిటీ యూ రమేష్! ఎనీ హౌ! హర్ష్‌గా మాట్లాడినందుకు మన్నించండి రాఘవగారు. మీరిచ్చిన ఈ డబ్బు వాడుకున్నంతకాలం మీ పేరు చెప్పుకుని మరీ తింటాను. నేను వెళ్తాను'' అందామె వెళ్ళడానికి ఉద్యుక్తురాలౌతూ.

రమేష్ ఆమెను వెటకారంగా చూసి వెళ్ళిపోయాడు విసవిసా.

''ఇంత రాత్రివేళ! ఇప్పుడు టైము రెండు గంటలు కావస్తోంది. మీరు వెళ్ళడానికి ఏవిధమైన ట్రాన్స్‌పోర్టు దొరకదు''

''నాకు తెలుసు. ఏ లారీ దొరికినా ఎక్కేస్తాను. పరవాలేదు. నేను ఈ రాత్రి ఈ ఊళ్ళో ఎవరింటికి వచ్చినా ఆ ఇంటి ఆడదానికి కంటిమీద కునుకు ఉండదు. అది నాకు ఇష్టం ఉండదు. పోనీ ఈ రాత్రికి ఈ ఊళ్ళో నాకు

## జరభద్రం బిడ్డ

అటెండర్ ఇంట్లోకి దూరినా
అరకోటి దొరికే రోజుల్లో
అధికారి భవనంలో
ఆరుకోట్లు దొరకడం గొప్పా?
టోపీలు అడ్డుపడకుండా వుంటే
రంగుల కండువాల భవంతుల్లో
గంగాళాల కరెన్సీ దొరకదా?
చెత్తపని చేసయినా
విత్తమును సంపాదించు బిడ్డా!
'హరివెంటన్ సిరి'లా
బోలెడు రక్షక కవచాలు.
అంతా అశాశ్వతమనే వోళ్ళే
ఆవులెంటబడే కోడెల్లా
పైసలకోసం ఎగబడతావుంటే
నువ్వేం ఎఱ్ఱిపిలగోడివిరా
విలువలు మానవతలు అంటావ్?
అర్థం తెలిసినా తెలియనట్టు నటించే
మహా మహా మహానుభావుల ముందు
నీవి సొల్లు కబుర్లేగదా?
ఒరేయ్! ఎఱ్ఱినాగన్నా!
పరీక్షిత్తు మారాజును బతికించాలని
బయలుదేరిని రుషిపుంగవుడు
కోరినంత రొక్కం ఇవ్వగానే
తిరుగుటపా కట్టాడని
వినినపుడే అనుకున్నా బిడ్డా!
భూమ్మీద రాజ్జెం రూపాయలదేనని.
'ధన మూలమిదం జగత్' అన్నోడు
అల్లాటప్పావోడు కాదు.
నువ్వు సెప్పే పెద్ద పెద్ద సుద్దులు
పుస్తకాల్లో రాసుకోవడానికే.
సినబ్బా! చెప్పినమాట వినకుండా
విలవలు విలవలు అని అరిస్తివనుకో
నువ్వూ ఒక చౌరస్తాలో
శిలావిగ్రహమైపోతావ్
జరభద్రం బిడ్డా! జర భద్రం

ఎస్.మునిసుందరం

ఆశ్రయం కల్పించగలరా? చెప్పండి?''

రాఘవ మాట్లాడలేదు.

''పోనీ తెల్లవారవరకూ మీ ఇంట్లో ఆశ్రయం ఇవ్వగలరా? మీ వాళ్ళు ఒప్పుకుంటారా?''

''...........''

''మాలాంటి వాళ్ళు వేదికమీద రంగువేసుకున్న ముఖాలతో నటిస్తోంటే ఆనందిస్తారు గాని, ఆ రంగు ముసుగుతీస్తే వాళ్ళూ మనలాంటి వాళ్ళే అని ఆలోచించే మానవత్వపు రోజులు ఎప్పుడో మంటగలిసిపోయాయి సార్! నేను ఎలాగోలా వెళ్తాను. నేను లారీయో, రిక్షాయో

## వెన్నెల్లో తాజ్!

**ధ**రిత్రిపై చరిత్రలో
యుగయుగాల ప్రేమగాథ
సజీవ శిల్పసౌందర్యంతో
అమర ప్రేమకు చిహ్నమైన
వెన్నెల్లో పాలమందిరంలా
అందమైన తాజహమహల్
ప్రేమికులమదిని దోచుకొనే
అపురూపమైన ప్రేమకానుక
అమరం! అజామరం
ఆ మధుర స్మృతుల విరహవేదనలు
ఆ ఎడబాటు కలయికల నిట్టూర్పులు
హృదయ జ్వాలల కన్నీటి వర్షాలు
మమేకమైన తనూలతల విరామాలు
ఎంత ఆస్వాంచినా తనివి తీరని
అపురూప లావణ్య సౌందర్యాలు
వెన్నెల్లో కలబోసుకొన్న నెచ్చెలి కబుర్లు
క్షణమైన వీడని ప్రియుని కౌగిళ్ళు
నీవులేని ఈ లోకంలో నేనెందుకంటూ
మరణంలేని ప్రేమకు ప్రాణంపోసి
శోకంలో ఏకమై వోధించిన ప్రణయగీతికలు
చలువరాళ్ళో సమాధియైన ప్రేయసి
కలకాలం జీవించమని
దీవించిన అద్భుతమైన సౌందర్యకుహరం
వెన్నెల వెలుగుల్లో నిలిచింది తాజ్‌మహల్
ప్రేమంటే మధుర స్వప్నమని
ఆ స్వప్నం ప్రేమికులకొక వరమని
మరణించినా మరచిపోని విరహమిది
ఏ కవికల్పనకు - ఏ ఉలిశిల్పనకూ
కాలం ఉన్నంత వరకూ ఎన్ని వసంతాలు గడిచినా
ప్రియురాలి సజీవసమాధి
కరిగిపోయిన ప్రేమ హృదయాలెన్నో
శిలాక్షరాలుగా చెరిగిపోని చెదిరిపోని
పసివాడని వెన్నెల కుసుమంలా
నిత్యనూతనమై శోభిల్లుతూ
ఆ అందాలను తనివితీరా చూడాలని
లక్షల గుండెల్లో చెదిరిపోని సజీవి శిల్పం
వెన్నెల్లో తాజ్‌మహల్!

**తాటికోల పద్మావతి**

ఏదో ఒకటి ఎక్కి ఊరు దాటేటంతవరకు మీరు తోడు ఉండండి చాలు'' అందామె.

''మీకు ఆశ్రయం నేనిస్తాను... మీకు అభ్యంతరం లేకపోతే!'' అప్పటిరవకూ క్రీనీడలో నిలబడి పైజమా లాల్చీవేసుకున్న వ్యక్తి రెండడుగులు ముందుకు వేసి అన్నాడు.

వెలుతురులో ఇప్పుడు అతను స్పష్టంగా కనిపిస్తున్నాడు. అతన్ని చూసి ఒక్కసారిగా నిశ్చేష్టురాలై పోయింది ఆమె.

అతను 'కరణ్' మహేంద్ర కరణ్.

''మీరు... మీరు... ఇక్కడ...''

''నేను ఇక్కడ డాక్టర్‌గా పనిచేస్తున్నాను అర్చనా! నీకు అభ్యంతరం లేకుంటే మా ఇంట్లో ఉండి ఉదయమే వెళ్లువుగాని!''

''నో కరణ్! నేను మీ ఇంటికి వచ్చి యిబ్బంది పెట్టలేను. నేను తెల్లవారే వరకూ ఇక్కడే ఉండి వెళ్తాను''

''మీరు మరో మాట మాట్లాడితే నామీద ఒట్టే. ప్లీజ్ రండి! చాలారోజుల తరువాత నటనలో మీ విశ్వరూపాన్ని చూశాను. మధురవాణి పాత్ర మీకోసం గురజాడవారు రాశారా అన్నంత అద్భుతంగా నటించారు. అందుకు కృతజ్ఞతలు.

ఇక మా ఇంట్లో, మీరు ఇంటికి వస్తే కునుకుపట్టని ఆడది, అదే మా ఇల్లాలు లేదు. పెద్దావిడ మా అమ్మగారు ఉన్నారు. మీకు ఏమీ భయంలేదు. రండి!'' అన్నాడు తను కలుపుగోలుతనంగా చిరునవ్వుతో.

ముందు అక్కడ నుంచి బయట పడవచ్చు అనే భావంతో ఆమె తన చిన్న బ్రీఫ్‌కేస్ అందుకుని రాఘవతో అంది.

''ఒక కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఎంతో సమర్థత కావాలి రాఘవగారు. ఆ నైపుణ్యం మీకుంది. మీరు నటులు కాకపోయినా ఇంత చక్కని కార్యక్రమాలు ఏర్పాటుచేసి అటు ప్రజలకు మరుగున పడిపోతున్న నాటకాన్ని - అందులోని ఆనందాన్ని అందచేస్తారు, మాలాంటి కళాకారులకు ఇలా జీవనోపాధి కల్పిస్తున్న మీ కృషి అభినందనీయం. మిమ్మల్ని బాధించి ఉంటే మన్నించండి. సెలవు'' అర్చన అన్న మాటలకు రాఘవ ఎంతో కృతజ్ఞతాపూర్వకంగా చేతులు జోడించాడు.

అర్చన చేతిలోని బ్రీఫ్‌కేస్ కరణ్ చనువుగా తీసుకుని, ముందు నడుస్తుంటే ఆమె అనుసరించింది.

❖ ❖ ❖

''అమ్మ పడుకుంది. అందుకే ఇంటికి తాళంవేసి

## ఇలా జరుగుతాదనుకోలేదు

కొందర్ని లాలించటం కోసం
కొన్ని నిర్ణయాలు గాడితప్పుతాయి
పరిణామాలు ఊహలకి అందినట్లే కనిపించి
ఊహించని విధంగా మలుపులు తిరుగుతాయి
అరచేతిలో పడిన చక్కెరపాకం
గుప్పిటి మూయకుండానే
రెప్పపాటులో పాదరసంలా జారిపోతాది
అనుభవం స్మృతిఫలకంమీద
దృశ్యమయ్యేలోపే
బురద ముఖంమీదికి చిమ్ముతాది
అవాక్కయిన మనసు
తొందరపాటును ఎరుపు తెచ్చుకొని
తెల్లని చేతిగుడ్డని ముఖానికి అద్దుద్ది
అక్కడక్కడ పడ్డ మరకలు కాస్త
ముఖమంతా అల్లుకుని రూపు చెడుద్ది
హుందాతనానికి మారుపేరు వంటి
తెల్లని గుడ్డ కాస్త మలినమౌతాది!
చిటికలో ఎంత వ్యత్యాసమో చూశారా!
చివరికి ఎత్తుకున్నది కాస్త
పారపొయ్యడమే అవుతాది!
నిర్ణయం సరిగా లేనప్పుడు
కాళ్ళ క్రిందికి నిప్పులు చేరతాయి
ముందడుగుకి ఆటంకం తప్పనిసరి అవుతాది
సమస్యలు 'రగులు'తున్నప్పుడు
ఆలోచనల్లోంచి వానచినుకులు రాలాలి తప్ప
కమ్మగా ఉంటాదని నేతిని ఒంపితే ఎలా?

ఎస్.ఆర్.పృథ్వి

వచ్చాను'' నెమ్మదిగా శబ్దంకాకుండా తలుపుతాళం తీస్తూ అన్నాడు కరణ్.

హాలుకు ఎదురుగా ఉన్న బెడ్‌రూమ్‌లోంచి సన్నగా గురక వినిపిస్తోంది.

ఒక అత్యంత క్షేమకర ప్రదేశంలోకి వచ్చినట్టు ఫీల యింది అర్చన.

''కూర్చోండి! ఇది మా కుటుంబ ఆల్బమ్. చూస్తూ ఉండండి'' అని ఆల్బమ్ చేతిలో పెట్టి కిచెన్‌లో దూరాడు తను.

సరిగ్గా అయిదు నిమిషాలలో పొగలు కక్కుతున్న నెస్‌కేఫ్‌తో వచ్చాడు.

''సన్‌రైజ్ అవకుండానే నెస్‌కేఫ్ ఇస్తున్నాను. తాగి రిలాక్స్ అవండి'' అన్నాడు ఒక కప్ అందిస్తూ. అర్చన అందంగా నవ్వింది.

''మీకు శ్రమ కలిగించాను'' అంది అర్చన తొలి సిప్ కోసం కప్‌ను పెదవులకానించుకుంటూ.

''కొన్ని శ్రమలు ఆనందాన్ని కలిగిస్తాయి. మరికొన్ని శ్రమలు అనుభూతులు మిగులుస్తాయి. మీరు నాకు రెండో రకం శ్రమనిచ్చారు. ఒకనాడు మీరు కన్నెత్తి చూసి పన్నెత్తి పలకరిస్తే చాలు అనుకునే వాడిని. నా ఏకలవ్య

## కాలం తడబడింది

కరుణలేని వరుణదేవుడు కనికరించక
గుక్కెడు మంచినీళ్ళు దొరక్క
పైరులన్నీ ఎండిపోయి
కృషీవలుల ఆకలి కేకల ఆర్తనాదాలతో
రాయలసీమ ఇంకా కరవు కాష్ఠంలో
ప్రజ్వరిల్లుతోంది
పంట చేతికొస్తే ఈఏడైనా
పడుచు కూతురు పెళ్ళవుతుందని ఆశపడ్డ
రైతులు...
ఆ ఆశ నిరాశై ఆత్మహత్యలకు పాల్పడితే,
కన్నకొడుకు బంగారు భవిష్యత్తు కోసం
కాలే కడుపులతో కాలం వెళ్ళదీస్తూ
కోచింగు ఫీజులకై రెక్కలు ముక్కలు
చేసుకుంటూ
కాస్తంత గంజి సమకూర్చుకోవడమే గగనమై..
ఏడవటానికి క'న్నీళ్ళు' సైతం కరవై
ఆగిన జీవితాలెన్నో? ఎన్నెన్నో?
వీరి ఆవేదనను తీర్చేదెవరు? ఓదార్చేదెవరు?

నీటి బిందువులే అరుదైన ఈ కరవు జిల్లాలో
శ్రమజనితమైన స్వేదబిందువులైనా
ఆ శ్రామికుల హృదయ తాపాన్ని చల్లార్చేనా!
మధురగానంతో మైమరపించే కోయిల సైతం
లేతమావి చివురులు దొరకక
తడి ఆరిన మూగవోయిన గొంతుకతో
మౌనరాగాల్ని ఆలపిస్తూ
నేలవాలిన రైతుబిడ్డను దీనంగా తొంగిచూస్తోంది
కనీసం భవిష్యత్తులోనైనా
ఆ అభాగ్యుల జీవితాలలో
చిగురాశలు విరిసేనా అన్న ఆశతో...
రాయలసీమలో వచ్చిన వర్ణింపనలవికాని
'అనంత'కరవును
పల్లెజీవితాల కన్నీటి గాథలను వివరించలేక...
కవి 'హృదయం' ఆవేదనతో తల్లడిల్లింది
కవి చేతిలోని 'కలం తడబడింది'
అక్షరమే 'కరువ'య్యింది

డి.గాయత్రి

ప్రేమ మిమ్మల్ని నా యింటికి వచ్చేలా చేసిందంటే మీమీద నా ప్రేమ వందకు వందశాతం నిజం అని అర్థమైంది. ఆనాడే ధైర్యం చేసి ఉండాల్సింది. తప్పు చేశాను. మీరు రావడం నాకు చాలా ఆనందంగా ఉంది'' అన్నాడు కరణ్.

ఆమె కళ్ళు చెమర్చలేదు గాని మనసు ఆర్ద్రమైంది. ''నేను ఇంక పడుకుంటాను'' అంది.

''అప్పుడేనా?'' అని అతను కప్పులతో కిచెన్‌లోకి

## నాడు-నేడు

బోసి నవ్వు, పట్టు పంచె
చేతికర్ర, నడుమ వాచి
అహింసా మార్గం
తెల్లోడిని తరిమె!
దేశ సమైక్య భావాన్ని
అందరి గుండెల్లో నింపుతూ
శాంతి ప్రవచనాలు చెప్పే
శాంతి కపోతం
నా ప్రియనేస్తం!!
నేడది
అధికార మారణహోమంలో...
మసీదుల్ల మానవబాంబులు
ఆలయాల్లో ఆహాకారాలు
చర్చిలలో విస్ఫోటనలవల్ల
నా ప్రియ నేస్తం రక్తసిక్తమై
శాంతి సందేశాన్ని అందిస్తున్నా
వినేదెవరు?
నా నేస్తాన్ని కాపాడేదెవరు??

## గర్జించే గన్నులు

బుల్లెట్ల వర్షాలు
భీకర పోరాటాలు
భారీ కూంబింగులు
విషయం...
స్వదేశీ మావోయిస్టుల్ని
మట్టుపెట్టడానికి!!

## శాంతిసందేశం

అహింసను అనునిత్యం
అల్లుకునే శాంతి కపోతం
నా ప్రియనేస్తం
శాంతికి చిహ్నం
అహింశకు ప్రతిరూపం
ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తూ

## తాళి

నిర్విరామం కాలంలా
కదులుతూ నీ సుఖంకై
నీ బిడ్డల క్షేమంకోసం
గొడ్డులా చాకిరీ చేసేది
నీ ఆలి - తాళి.

ఈవేమన

వెళ్ళి టవల్‌తో తిరిగి వచ్చాడు.

"వేడినీళ్ళు పెట్టాను. బాగా అలిసిపోయి ఉన్నారు. వెళ్ళి స్నానం చేసిరండి. హాయిగా నిద్రపడుతుంది. ప్లీజ్!"

ఆమె అరమోడ్పుకన్నులతో అతన్ని చూసింది.

అతన్ని చూస్తున్న కొద్దీ ఆమె గుండె బరువెక్క సాగింది.

అమ్మో! ప్రమాదం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అనుకుని అతను అందించిన టవల్స్ అందుకుని, బ్రీఫ్‌లో తన నైట్‌డ్రెస్ తీసుకుని బాత్‌రూమ్‌లో దూరింది.

పదినిమిషాల అనంతరం ఆమె తేటదేరిన ముఖంతో మోడ్రన్ వనకన్యలా బయటకు వచ్చింది.

అతను సంభ్రమాశ్చర్యాలతో ఆమెను గమనించాడు.

"మీరు ఈ రూమ్‌లో పడుకోండి. నేను హాల్లో పడుకుంటాను" అన్నాడతను.

"మీకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలో తెలియడంలేదు" అంది అర్చన విద్యార్థినిలా చేతులు కట్టుకుని.

"ఉదయం లేచాక చెబుదురుగాని. తలుపులు వేసు

## అడగలేదు... అడగను!!

నేనేం బంగారు
బిస్కత్తులు అడగలేదు
ఎయిర్ కండిషినర్
అడగనేలేదు అడగను
సువాసనలు వెదజల్లే
పెర్ఫ్యూములు అడగలేదు
స్పీడుగా మెత్తగా
పరుగులిడే కారు
హాయిగా ఖుషీగా
విర్రవీగే బంగళా అడగలేదు
విమానంలో ఎగరాలని
డ్యురెంటో ట్రయినులో వెళ్ళాలని
అడగలేదు... అడగను
ద్రాక్షపళ్ళ గుత్తులు
నిగనిగలాడే ఆపిల్‌రంగులు
అడగలేదు అడగను
బర్త్‌డే కేకులు
కాంటినెంటల్ ఫుడ్డులు
కేండిల్‌లైట్ డిన్నర్లు
అడగలేదు అడగను
గులాబీ పూలగుత్తులు
జ్వరమొస్తే కార్పొరేట్
చదువుకోసం కార్పొరేట్
జీతం కోసం కార్పొరేట్
ఎప్పుడూ అడగలేదు
అడగనే అడగను
మా తాతముత్తాతలిచ్చిన
చిన్న నేలముక్కతో
నాలుగు పుంజీల గింజలు
పండించుకొని కాచుకొని
గంజి మాత్రమే
తాగుతానన్నాను
దానికీ 'కబ్జా' భయం
బలహీనుడికి రోజులు కావా
నన్ను రక్షించండి!
నేను మీకోసం బ్రతుకుతాను!!

**జి.వి.యస్.ప్రియంవద**

కోండి'' అన్నాడతను.

''తలుపువేసుకు పడుకోవడం మిమ్మల్ని అవమానించినట్టే. గుడ్‌నైట్'' అందామె బెడ్‌రూమ్‌లోకి నడుస్తూ.

''గుడ్‌నైట్'' ఈ 'పరీక్ష'లో నేను నెగ్గుతాను. నేను కేవలం ఓడిపోయింది మీ విషయంలోనే అనుకున్నాడు మనసులో కరణ్.

❖ ❖ ❖

''అర్చనా! నైస్ గుడ్‌మార్నింగ్. యికనైనా లేస్తారా?''

గది గుమ్మం బయట 'టక్... టక్' అని శబ్దం చేస్తూ వచ్చిన మాటలకు ఉలిక్కిపడి లేచింది అర్చన.

టైమ్ చూసుకుంది.

''బాప్‌రే!'' ఉదయం పదకొండు గంటలు కావస్తోంది. గబగబా బాత్‌రూమ్‌లో దూరింది.

కేవలం అరగంటలో తయారై హాల్లోకి వచ్చింది.

''అయామ్ వెరీ వెరీ సారీ!మొద్దులా నిద్రపోయాను. ఆడదాన్నయి ఉండి మీచేత చేయించుకుంటున్నాను. అయామ్ సో సారీ ఫర్ గివింగ్ ట్రబుల్ టు యు'' గది బయటకు రాగానే వేడి వేడి కాఫీ కప్పుతో ప్రత్యక్షమైన కరణ్‌ను చూస్తూనే నొచ్చుకుంటున్నట్టు అంది అర్చన.

''మీరు భోజనం చేసి వెళ్ళకపోతే నామీద ఒట్టే'' స్థిరంగా అన్నాడు కరణ్.

''కరణ్. మీరు నన్ను ఇబ్బంది పెట్టేస్తున్నారు. అక్కడ మీకులాగే నాకోసం ఒక ప్రాణం విలవిల్లాడుతూ ఉంటుంది. ఇప్పటికే ఎంతో లేట్ చేశాను''

''అర్చనా ప్లీజ్. మీరు భోజనం చేస్తే మీవెంట వచ్చి మిమ్మల్ని దింపి, ఆ ప్రాణాన్ని కూడా చూసి వస్తాను అనుమతిస్తే''

''నిజం. నిజంగా మా ఇంటికి వస్తారా?''

''వైనాట్? రాకూడదా?''

''ఎంత అదృష్టం. కాలదన్నుకున్న అదృష్టం కోరివస్తానంటే అంతకన్నా ఆనందం మరేముంటుంది కరణ్. అంతే ఒకే! ఇద్దరం కలిసి భోంచేద్దాం. అయితే భోజనం అయ్యాక మళ్ళీ విశ్రాంతి, సాయంత్రం బయల్దేరండి అంటే మాత్రం కుదరదు. అందుకు సరేనంటేనే మరి!'' అందామె గారంగా.

''సరే!'' అంటూ డైనింగ్ టేబుల్‌వైపు నడిచాడు కరణ్.

ఆమె అతన్ని అనుసరించింది.

❖ ❖ ❖

తనకు పరిచయం చేస్తున్న వ్యక్తిని చూస్తూనే అదిరి పడ్డాడు కరణ్.

''వీరూ! సారీరా! వెరీ వెరీ సారీ! రాత్రి చాలా పొద్దుపోయింది. అది పక్కా పల్లెటూరుకావడంతో ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీ లేదు. పాపం ఈయన సాయం చేశారు. అన్నట్టు ఈయన ఎవరో చెప్పగలవా వీరూ!'' అంది అర్చన వీరేంద్ర పక్కన మంచంమీద కూర్చుని తలనిమురుతూ.

''మీరొత్తేగాని బోజనం సెయ్యనని అట్టాగే ఉండిపోయారమ్మా. యింక మీరు సూసుకోండి. ఇప్పటికే మా మావ మూడుసార్లొచ్చి ఎల్లినాడు. నేనింక ఎల్తన్నాను'' అంది ఆయా కాబోలు.

''అరె! ఇంకా భోజనం చెయ్యలేదా! సారీ రా నాన్నా! వెరీ వెరా సారీ! లచ్చమ్మా! ఒక్క నిముషం!'' అంటూ బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి వచ్చి ఆయా చేతికి డబ్బిస్తూ అంది అర్చన.

''కన్నతల్లిలా నువ్వు నాకు అండగా ఉండబట్టే నేను నాలుగురాళ్ళు సంపాదించగలుగుతున్నాను. అది ఈ నెల జీతం. ఒక వంద ఎక్కువే ఇచ్చాను. అంతా దాచెయ్యక మీ మావకి సరియైన కూడెట్టు. నేనొచ్చాగా! యిక నేను చూసుకుంటాలే!'' అని లచ్చమ్మని పంపేసింది అర్చన.

''మీరు... మీరు...'' వీరేంద్ర కరణ్‌ని గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. కానీ కరణ్ వీరేంద్రని చూసిన వెంటనే గుర్తుపట్టేశాడు.

''అరె మీరింకా నిలబడే ఉన్నారా! అదేంటి వీరూ! ఆయన్ని కూర్చోమనలేకపోయావా! ప్లీజ్ కూర్చోండి'' అంటూ కుర్చీ చూపించింది అర్చన.

''నాకు ఇంకా ఆశ్చర్యంగా ఉంది. మీరు ఎంతో యాక్టివ్‌గా ఉండేవారు... మీరు... ఇలా!'' అన్నాడు కరణ్ స్థిరంగా కూర్చుని.

''తప్పని తెలిసి చేసే మనిషికి భగవంతుడు తప్పక శిక్ష విధిస్తాడు కరణ్! నాకీ శిక్ష కావాల్సిందే. ఈ అమ్మ తమూర్తికి ద్రోహం చేద్దామనుకున్నాను. నేను చేస్తున్నది తప్పని తెలుసు. అయినా మగవాడిననే అహంకారంతో నన్ను నమ్మివచ్చిన ఆడదాన్ని ఓడించగలిగాననే గర్వం నాకీ శిక్షను విధించాయి. నా నమ్మకద్రోహానికి ఈ శిక్ష చాలదు కరణ్. చాలదు'' అంటూ కరణ్ చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని విలపించసాగాడు వీరేంద్ర.

''డాక్టర్! నిన్ను ఎగ్జైట్ అవ్వద్దని చెప్పాడా లేదా! సరదాగా నవ్వుతూ చక్కగా కబుర్లు చెప్పుకోవాలి గాని

జరిగిపోయిన తతంగం అంతా ఎందుకు? నేను రాలేదని భోజనం మానేస్తే నాకెంత బాధగా ఉంటుంది చెప్పు'' అంటూ అప్పటికే కంచంతో వచ్చిన అర్చన వీరేంద్రకి భోజనం తినిపించసాగింది.

తన కార్యక్రమం ఎంత బాగా జరిగిందో అంతా పూస గుచ్చినట్టు వీరేంద్రకు చెబుతూ, నవ్విస్తూ భోజనం తినిపించింది. వెంటనే టాబ్లెట్స్ వేసింది.

మరో అయిదు నిముషాల్లోనే అంతను నిద్రలోకి జారుకున్నాడు.

''సారీ కరణ్! మీకు చాలా శ్రమ ఇచ్చాను రండి

## అమావాస్య చిత్రం

గతించిన కాలంతో పాటే
గుండెలో నిక్షిప్తమైన
జ్ఞాపకాల గుబాళింపు ఆవిరైంది
తెలియనితనపు ఛాయలు
మస్తిష్కంలో తిష్టవేశాయి
జనారణ్యంలో ఏకాంతవాసం!
అపహాస్యాల నడుమ యోగి వేషం!
అవమానాల సుడిలో మౌనవ్రతం!
కష్టసుఖాలు, సంతోష సంతాపాలు
హృదయతీరాన్ని చేరితేనే కదా!
స్పందనలంటూ వుండేది?
ఖాళీకజానాలోంచి
ఏ భావాన్నైనా ఎలా వ్యక్తీకరించగలదు! ఏ
అమావాస్య పుణ్యమో
'పిచ్చితల్లి' బ్రతుకుపటంపై
చీకటి రాత్రులను లిఖించింది!
పరవళ్ళు తొక్కు మధురూహలను
గుంబనంగా దొంగలించింది!!

**శ్రీలక్ష్మీప్రశాంతి కడెం**

హాల్లో కూర్చుని మాట్లాడుకుందాం. ఏం తీసుకుంటారు? కాఫీ... టీ...''

''నాకేం వద్దు. మీకుఅభ్యంతరం లేకుంటే...''

ఇద్దరూ హాల్లోకి వచ్చి రిలాక్స్‌డ్‌గా కూర్చున్నారు.

''మీ ప్రశ్న నాకు అర్థమైంది కరణ్! మీరు ఏవిధమైన సేవ చేస్తున్నారో నేనూ అదే పడవలో ప్రయాణిస్తున్నా!

వివరంగా చెబుతాను.

మీ ఇంట్లో మీరు ఒక మాట అన్నారు గుర్తుందా!

తన కాళ్ళమీద తాను నిలబడిన వ్యక్తి ఎవరైనాసరే, తాను నిలువునా తగలబడేంతవరకు తన తల్లివల్లనే అలా ఉన్నానని గుర్తించగలగాలి అని.

ఆ శక్తి నాకు నా మాతృమూర్తి ఇచ్చింది.

అవున్సార్! అమ్మ ఒర్పే నాకు రాకుంటే నేను ఏనాడో ఆత్మహత్య చేసుకునేదాన్ని!

పుట్టిన పిల్లల్లో నేనెంతో అందంగా పుట్టానని అపురూపంగా పెంచింది. నా ఊహతెలిసేనాటికే నాన్న పోయారు. అమ్మ మెలకువగా ఉందీ అంటే అస్సలు ఖాళీగా ఉండేదికాదు. పనిచేసే ప్రతీక్షణానికి ఒక పైసా అయినా రావాలి అన్నట్టు కష్టపడేది. న్యాయబద్ధంగా ఎలాంటి పనైనా చెయ్యాలి. డబ్బు సంపాదించి నన్ను బాగా చదివించి పెద్ద ఉద్యోగస్థురాలిని చెయ్యాలి. అన్న ఉద్దేశ్యంతో నాకు సంగీతం, డ్యాన్స్, కరాటే అన్నీ నేర్పించింది.

మీకు తెలుసుగా, కాలేజీ బ్యూటీగా మీ కుర్రాళ్ళందరూ నాకు నీరాజనాలు పడుతూ నా ఇంటి చుట్టూ తిరుగుతున్నపుడు వారందరితో లౌక్యంగా ఎలా ఎంతవరకు ప్రవర్తించాలో నేర్పింది అమ్మే. 'నన్ను మోసం చేసినా పర్వాలేదు. నిన్ను నువ్వు మోసం చేసుకోకు తల్లీ' అని హెచ్చరించేది.

అమ్మను మోసం చేస్తూనే నన్నునేను సరిపెట్టుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాల సెక్రటరీగా ఉన్న నరేంద్రను అభిమానించడం మొదలుపెట్టాను.

నాలో ఉన్న కళలను గుర్తించి అతను ప్రోత్సహించడమే అందుకు కారణం. ఎందరో ప్రేమ లేఖలు అందుకున్న నేను, నాపట్ల ఆనాటి 'కాలేజీ హేండ్సమ్' అనిపించుకున్న మీ ఆరాధనను అర్థం చేసుకున్నా ప్రతిస్పందించలేకపోయాను.

వీరేంద్ర అత్యంత చలాకీదనం, ముఖ్యంగా అతని ధైర్యం అతనంటే ఇష్టపడేలా చేశాయి.

నా మనసుకు గాలం వేయగలిగానని అతడు గుర్తించిన వెంటనే నన్ను ఒక శుభముహూర్తాన లేవదీసుకు

పోయాడు. యింట్లో డబ్బు నగలతో అతనితో వెళ్ళి పోయాను.

అతను నన్ను నమ్మించి దోచాల్సినవన్నీ దోచుకుని, ఆ మత్తులో ఉండగానే "నీ వాళ్ళను కలుసుకోవడానికి యిది ఉపయోగిస్తుంది. నిజానికి నిన్ను బ్రోతల్ హౌస్‌కు అమ్మేద్దామనుకున్నా! కానీ నేను అనుభవించిన అందం అలా క్షణం క్షణం చిత్రవధ అవడం నాకు యిష్టంలేదు. యింటికి వెళ్ళి తప్పు ఒప్పుకుని వాళ్ళు చేసిన పెళ్ళి చేసుకో" అని ఉత్తరం రాసి తన సెల్‌ఫోన్ నాకు కానుకగా ఇచ్చి వెళ్ళిపోయాడు.

రెండు గంటలు గడిచీ గడవకముందే అతని నుంచి హృదయవిదారకమైన ఫోను.

ఘోరమైన లారీ యాక్సిడెంట్ జరిగి రెండు కాళ్ళు నుజ్జునుజ్జు అయిపోయిన నిస్సహాయస్థితిలో వచ్చిందా ఫోను.

చాలా హాయిగా నవ్వుకున్నాను. ఆ యాక్సిడెంట్ జరిగివుండకపోతే అతను తప్పక నాకు దూరం అయ్యే వాడు. నిష్కల్మషంగా నమ్మినందుకు వాడికి దేవుడు తగిన శిక్షవేశాడు.

నా తప్పు ఒప్పుకుని అమ్మ ఒళ్ళో తలపెట్టుకుని మనసారా ఏడవాలని బయల్దేరాను. అప్పటికి వందకు పైగా మిస్‌డ్‌కాల్స్ వాడినుంచి.

'నన్నయినా మోసం చెయి నిన్ను నువ్వు మోసం చేసుకోకు తల్లీ. ఓర్పు, సహనమే స్త్రీకి శ్రీరామరక్ష' అన్న అమ్మ మాటలు పదే పదే గుర్తుకు తెచ్చుకున్నాను.

'అమ్మ తనను తాను పోషించుకోగలదు. కానీ వీరేంద్ర? నేను తప్పు చెయ్యడానికి అవకాశం ఇచ్చాను. అది నా తప్పే. నా తప్పుకు నేనే శిక్ష విధించుకోవాలి. అందుకే వాడిని క్షమించాను. అతనికి రెండు కాళ్ళూ లేవు. ఊహించని యాక్సిడెంట్‌వల్ల షాక్‌తో చేతులు కదులుతాయిగానీ ఏ పనీ చేయలేవు. అప్పటి నుంచీ వాడికోసం ఈ బ్రతుకు బ్రతుకుతున్నాను.

మధ్యలో వెళ్ళి అమ్మను తెచ్చుకున్నాను. నా తప్పును మన్నించి నా దగ్గర ఉండగలిగింది గాని నా స్వయంకృతాపరాధానికి మూగవేదన అనుభవిస్తూ నా చేతుల్లోనే మరణించింది. ఆనాడే మీకు నా అంగీకారం తెలిపి వుంటే నా జీవితం మరోలా ఉండేది. మీతో కలిసి నడిచే అదృష్టం నాకు లేదు కరణ్!" అందామె నిస్సహాయంగా!

"నువ్వు నాతో కలిసి నడుస్తానని మాటయిస్తే అవకాశం ఉంది అర్చనా!"

ఆమె సంభ్రమంగా చూసింది.

"వీరు, మా అమ్మ అలాంటి నిస్సహాయకులకు ఒక సంస్థ నెలకొల్పాలని నేను ప్లాన్ సిద్ధం చేసుకున్నాను. మనం చేసిన తప్పుల్ని 'దిద్దుబాటు' చేసుకుని ముందుకు సాగడంలో నీ సంపూర్ణ సహకారం నాకు కావాలి! ఏమంటావ్?"

అతని రెండు చేతులను తన చేతుల్లోకి తీసుకుని మాట యిస్తూ సంతృప్తినిండిన నయనాలతో సువర్ణ భాండం లభించినంత ఆనందంగా చిరునవ్వు నవ్వింది అర్చన. ■

## కలికాలం

లోకం తీరే ఇంత!
దొంగలందరూ
లొంగిపోతున్నారు
ప్రభుత్వమే వాళ్ళ
పనులన్నీ సాఫీగా చేయగా!

లోకం తీరే ఇంత!
గూండాలు, క్రిమినల్స్
విచ్చలవిడిగా తిరుగుతున్నారు
దేవుళ్ళందరికి గుడికట్టి
బంధించగా!

లోకం తీరే ఇంత!
నపుంసకలింగాలు
రాజ్యమేలుతున్నాయి
స్త్రీపురుషలింగాలు
మారుతుండగా!

నేటి స్లోగన్ ఇదే
డబ్బు పొదుపుకన్నా
బట్టల పొదుపు మిన్న!!

సోమ సురేశ్